


# కరపత్రం

SINCE 2014

సోమవారం ఆగస్ట్ 18 2025 సంపుటి :0 సంచిక :303 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు ఢిల్లీ ఓ నమూనా - ప్రధాని మోదీ

» దేశ రాజధానిని అభివృద్ధి చెందిన భారత్‌కు ఒక నమూనాగా తీర్చిదిద్దే అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు.

» గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో దీని కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

» ఢిల్లీలో రూ. 11 వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

» ఈ రహదారులతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌలభ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.

» కొత్త రహదారుల వల్ల సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణం సులభం అవుతుంది.



అభివృద్ధి చెందుతోన్న భారత్‌కు ఢిల్లీ ఓ నమూనాగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం గత 11 ఏళ్లుగా తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. దేశ రాజధానిలో సుమారు రూ.11వేల కోట్లతో నిర్మించిన రెండు ప్రధాన హైవే ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. వీటితో ఢిల్లీ, సమీప ప్రాంత ప్రజలకు ఈ రహదారులు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్నారు.

"అధునాతన కనెక్టివిటీ పొందిన ఢిల్లీ ప్రజలకు అభినందనలు. ప్రపంచం భారత్‌పై ఓ అభిప్రాయానికి రావాలనుకున్నప్పుడు తొలుత దాని చూపు రాజధాని వైపు ఉంటుంది. అందుకే అభివృద్ధి చెందిన దేశానికి ఢిల్లీని ఓ నమూనాగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మన ప్రభుత్వం అనేక స్థాయిల్లో కృషి చేస్తోంది. గడిచిన 11 ఏళ్లలో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ప్రయాణం సులభతరమైంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

పార్టీలపై ఈసీ ఎలాంటి వివక్ష చూపదు - సీఈసీ

నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు సమీప ప్రాంతాలకు ప్రయాణ సమయాన్ని తగ్గించే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రెండు కొత్త ప్రాజెక్టులు పూర్తిగా అందుబాటులోకి వస్తే సోనిపత్, రోహ్‌తక్, బహదుర్‌గఢ్‌తోపాటు గురుగ్రామ్ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్టు వరకు ప్రయాణం సులభమవుతుందన్నారు. అంతకుముందు రోహిణి ప్రాంతంలో మెగా రోడ్ షో నిర్వహించిన మోదీ.. ప్రాజెక్టు పనుల గురించి సమీక్ష జరిపారు.

## హక్కులను అడగడంలో తప్పులేదు.. సాధించకపోతేనే తప్పు



» ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఒక ఆయుధమని, కానీ ఓట్లను తొలగించి దారుణమైన పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

» పోటీ ప్రపంచంలో తమ వర్గాలు విజయం సాధించాలని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకత్వం వహించాలని ఆయన అన్నారు.

» బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు.

» తమ హక్కుల కోసం పోరాడటం తప్పు కాదని, వాటిని సాధించుకోలేకపోవడమే తప్పు అని మంత్రి పొన్నం అన్నారు.

పేజ 2లో ▶

## సీఎం చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు:



» సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'ఊహాజనిత ఫ్యూచర్ సిటీ'కి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.

» హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఉపయోగించాలనే రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని ఆయన పేర్కొన్నారు.

» ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో 'ఫ్యూచర్ సిటీ' అనే అవాస్తవ ప్రాజెక్టును ప్రవేశపెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

పేజి 2లో ▶

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పేజి 2లో ▶

# కేటాయింపులు జరిగాకే..

## మిగులు జలాల అంశంపై చర్చ: భట్టి



విశాఖ: భవిష్యత్‌లో ఏపీలో కూడా కాంగ్రెస్ బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విశాఖలో నిర్వహించిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో

» ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో బలపడుతుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

» విశాఖపట్నంలో జరిగిన 'స్టాప్ ఓట్ చోరీ' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని నీటి హక్కుల కోసమే సాధించుకున్నామని చెప్పారు.

» ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల గురించి చర్చ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీటి హక్కుల కోసమని, రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తయ్యి కేటాయింపులు జరిగాకే మిగులు జలాల అంశంపై చర్చలుంటాయని భట్టి స్పష్టం చేశారు.

"సముద్రంలోకి వెళ్లే జలాలు అని మాట్లాడటం సరికాదు. గోదావరిపై మేం చేపట్టిన ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. ఇరు రాష్ట్రాల వాటా తేలిన తర్వాతే ప్రాజెక్టులు కట్టుకుంటే న్యాయంగా ఉంటుంది. రాజకీయ ప్రయోజనాల కంటే మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం. మా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయిన తర్వాత మిగులు జలాలుంటే వాడుకోవచ్చు. మా అవసరాలు తీరకుండా దిగువన ప్రాజెక్టులు నిర్మిస్తే కేటాయింపుల్లో సమస్య వస్తుంది"అని భట్టి అన్నారు.

# 'ఈసీ'పై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు: రాహుల్ గాంధీ

బిహార్‌లో ఓట్ల చోరీకి 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' ఓ మార్గమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల సంఘం పై ఎటువంటి చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చిందని, ప్రధాని మోదీ- అమిత్ షాలకు ఈసీ సాయం చేస్తున్నందునే ఇలా చేసిందని ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకల విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు."ఈ రోజు ఎన్నికల సంఘం ఓ సమావేశం నిర్వహించింది. అయితే.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీల విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చింది? అదేవిధంగా..

పేజి 2లో ▶



## యాదగిరి క్షేత్రంలో భక్తుల కోలాహలం



యాదగిరిగుట్ట: శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనులతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట కోలాహలంగా మారింది. ఇష్టదైవాన్ని దర్శించేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం సముదాయాలలో బారులు తీరారు.

## నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న వరద.. 22 గేట్లు ఎత్తి నీటి విడుదల



నాగార్జునసాగర్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ స్పిల్‌వే ద్వారా 1.71 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఇన్‌ఫ్లో 1.98 లక్షల క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2.13 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 587 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

## భారీ వర్షాలు,వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**



ఆదివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పెద్ద చెరువు అలుగు పారి టేక్మాల్ టు దానోరా రోడ్డు వరద ప్రవాహం గురైన ప్రాంతాన్ని , పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండాచూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ తాసిల్దార్ తులసీరామ్, ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, ఈ.ఈ ఇరిగేషన్ శ్రీనివాసులు,సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీనియస్ చెస్ అకాడమీ ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన.






**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 17**

కరీంనగర్ భగత్ నగర్ లోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొని వారి మేధాశక్తిని చాటుకున్నారు.వివిధ కేటగిరీలో గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోలు అందజేయడం జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆర్మీ మైపాల్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల కు మెగా శక్తితో పాటు ఏకాగ్రత ఉంటుందని భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాలలో సులువుగా విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, టోర్నమెంట్ ఆర్గనైజర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్ ,డెమొక్రసీ చెస్ అసోసియేషన్ కార్యదర్శులు సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ ,బాబు చీఫ్ ఆర్బిటర్ అరుణ్, చదరంగం కోచ్ లు అభిరామ్, ప్రభు చంద్ర, నితిన్, శ్రీ నిజ, స్వాతి, క్రీడాకారుల తల్లిదండ్రులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింగూర్ ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**





సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలోని సింగూర్ ప్రాజెక్టు పరిస్థితిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదివారం పరిశీలించారు. డ్యామ్ సురక్షితపై ప్రత్యామ్నాయ మార్గాలను మంత్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇరిగేషన్ ఎస్ ఈ పొచ్చా మల్లు, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న 31,968 క్యూసెక్కుల వరద దృష్ట్యా, సింగూర్ ప్రాజెక్ట్ నుండి దిగువకు 43,634 క్యూసెక్కుల వరదను ఐదు గేట్ల ద్వారా విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు మంత్రికి వివరించారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ సూచనల మేరకు, సింగూర్ జలాశయం భద్రతను కాపాడే విధంగా 520.5 మీటర్ల వరకు నీటి నిల్వను యావరేజ్‌గా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పరితోష్ పంకాజ్ తోపాటు ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రష్యా విషయంలో కీలక పురోగతి! - ట్రంప్



రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయిన మరుసటి రోజు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా విషయంలో కీలక పురోగతి సాధించామని, మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. ఇందుకు సంబంధించి తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు సంబంధించి ఎటువంటి ఒప్పందం కుదరకుండానే అలాస్కా సమావేశం ముగిసిన నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రకటన ఆసక్తిగా మారింది.

**ఆ హామీకి పుతిన్ రెడీ..!**

ఉక్రెయిన్‌కు 'నాటో' తరహా భద్రతా గ్యారంటీని అమెరికా, ఐరోపా మిత్రదేశాలు అందించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరించినట్లు అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ వెల్లడించారు. అలాస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య భేటీలో చర్చించిన అంశాలను తొలిసారి వెల్లడించిన ఆయన.. సెక్యూరిటీ గ్యారంటీకి ఇరుదేశాలు అంగీకరించాయన్నారు. చర్చల్లో ఇదే గేమ్-ఛేంజర్‌గా మారనుందన్నారు. శాంతి ఒప్పందానికి అవసరమైన అన్ని అంశాలను ప్రస్తావించామన్న విట్‌కాఫ్.. ఉక్రెయిన్‌లోని అదనపు భూభాగంలోకి వెళ్లకుండా చట్టబద్ధతతో కూడిన హామీని రష్యా ఇస్తానని చెప్పిందన్నారు.

మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోమవారం ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య సమావేశం అనంతరం ముగ్గురు నేతల మధ్య (ఆగస్టు 22న) త్రైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉందని జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ వెల్లడించారు. దీంతో యుద్ధం ముగింపునకు సంబంధించి ఆగస్టు 18న కీలక ప్రకటన వెలువడుతుందని అంచనా.

## న్యూయార్క్‌లో కాల్పుల కలకలం.. ముగ్గురి మృతి!



అమెరికాలో కాల్పుల ఘటన కలకలం రేపింది. న్యూయార్క్ సిటీలోని రద్దీగా ఉన్న ఓ క్లబ్‌లో గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. న్యూయార్క్ సిటీలో తుపాకీ హింస రికార్డు స్థాయిలో తగ్గిపోయిన వేళ ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో క్లబ్‌లో ఓ వివాదం చెలరేగిన అనంతరం పలు ఆయుధాలతో ఈ కాల్పులు జరిగినట్లు అనుమానిస్తున్నామని న్యూయార్క్ పోలీస్ కమిషనర్ జెస్సికా టిష్ వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి 36 షెల్ కేసింగ్‌లను, సమీపంలోని వీధిలో ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మృతుల వయసు 27 నుంచి 61 ఏళ్ల మధ్యలో ఉంటుందని చెప్పారు. గాయపడినవారిలో ముగ్గురు మహిళలు ఉన్నారని, వారంతా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

గాజా పౌరులకు వీసాలు నిలిపివేసిన అమెరికా

ఈ ఏడాది మొదటి ఏడు నెలల్లో న్యూయార్క్ సిటీలో తుపాకీ హింస రికార్డు స్థాయికి తగ్గిందని.. కాల్పుల ఘటనలు, మృతుల సంఖ్య అత్యల్పంగా ఉందని జెస్సికా టిష్ వెల్లడించారు. తాజా కాల్పుల ఘటనను భయానకంగా పేర్కొన్న ఆమె.. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తిస్తామని తెలిపారు.

## ఆయనకు ఎలాంటి రాజకీయ ఆశయాలు లేవట..

ఇస్లామాబాద్: పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ తనను తాను రక్షకుడిగా చెప్పుకునేందుకు తాపత్రాయపడుతున్నారు. రాజకీయాలు, అత్యున్నత స్థానాలపై పదవీకాంక్ష లేదని. ప్రకటించడం గమనార్హం. దేశసేవ కోసమే భగవంతుడు తనను పుట్టించాడని..ప్రజలను కాపాడటం తప్ప తనకు మరో ఆలోచన ఉండదని అన్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని బలవంతంగా గద్దెదించి దేశ సైనిక దళాల ప్రధానాధికారి అసిం మునీర్ ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ గతకొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయంగా ఉద్రిక్తతలను సృష్టించడానికి కొందరు ఇటువంటి వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు.ఒక స్నేహితుడి కోసం మరో స్నేహితుడిని వదులుకోమని అసీం మునీర్ వ్యాఖ్యానించారు. మిత్ర దేశాలైన అమెరికా, చైనాల మధ్య సమతుల్యతను కాపాడడానికి తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఆ దేశ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. అయితే గతంలో ఈ విషయంపై పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. "ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ దేశాధ్యక్షుడు కావాలన్న ఆకాంక్షను ఏనాడూ వ్యక్తం చేయలేదు. ఆయనను అలా చేయాలన్న ఆలోచనా లేదు" అని తెలియజేశారు.

ఆపరేషన్ సిందూర్ అనంతరం మునీర్‌కు పాకిస్థాన్ ప్రభుత్వం 'ఫీల్డ్ మార్షల్' హోదాను కట్టబెట్టింది. అదే సమయంలో దేశాధ్యక్షుడిని మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపించాయి. మునీర్ తరచుగా అమెరికా పర్యటనలకు వెళ్తుండడంతో వీటికి మరింత బలం చేకూరుస్తోంది.

## హక్కులను అడగడంలో తప్పులేదు.. సాధించకపోతేనే తప్పు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా కూడా సామాజిక న్యాయంపై చర్చ జరుగుతోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సమాఖ్య అధ్యక్షుడు మహేశ్వర్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 'ఎవరెంతో వారికంత న్యాయం జరగాలి' అని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగేలా రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు.

"ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం. అలాంటి ఓట్లను తొలగించి దుర్భర పరిస్థితులు ఏర్పడేలా చేస్తున్నారు. ఈ పోటీ ప్రపంచంలో మన వర్గాలు విజయం సాధించాలి. మన బాధ్యతగా మార్గదర్శకత్వాన్ని రాబోయే తరాలకు అందించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరిగేలా అన్ని కార్యక్రమాలు చేపడుతోంది. మన హక్కుల కోసం అడగడంలో తప్పులేదు. మన హక్కులు సాధించుకోలేకపోతేనే తప్పు. రాబోయే కాలంలో పోటీ ప్రపంచంలో మన వర్గాలు ముందుండాలి"అని మంత్రి పొన్నం అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి క్షేత్రంలో భక్తుల కోలాహలం

మొదటిపేజీ తరువాయి

యాదగిరిగుట్ట: శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తజనులతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట కోలాహలంగా మారింది. ఇష్టదైవాన్ని దర్శించేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం సముదాయాలలో బారులు తీరారు. భక్తులతో దర్శన వరుసలో సముదాయాలు నిండిపోయాయి. ధర్మదర్శనం కోసం భక్తులు గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆదివారం నిత్య కైంకర్యాలను ఆలయ ఆచారంగా చేపట్టారు. శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. 126 జంటలు కల్యాణ పర్వంలో పాల్గొని ఆశీస్సులు పొందారు.

## సీఎం చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఫార్మాసిటీ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్‌రెడ్డి ఆకాంక్ష నెరవేరదన్నారు. తెలంగాణ ఫార్మాసిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ మండిపడ్డారు.

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ ప్రాజెక్టును ప్రవేశపెట్టారని కేటీఆర్ దుయ్యబట్టారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారుచేశామన్నారు. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని సూచించారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దన్నారు.

"ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది. నిర్మాణం రంగంలోనూ దూసుకుపోతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, జాతీయ రహదారులు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తోంది. వరంగల్‌లో విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్‌లోని డిఫెన్స్ ఎయిర్‌పోర్టును ప్రజా ఎయిర్‌పోర్టుగా మారుస్తున్నాం. ఎంఎంటీఎస్ రైళ్లను ఏసీ రైళ్లుగా మారుస్తాం. సాంకేతిక కారణాలతో మెట్రో పెండింగ్‌లో ఉంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే పనులు చేస్తున్నాం. హైదరాబాద్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పూర్తి చేస్తాం"అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## 'ఈసీ'పై చర్యలకు వీల్లేకుండా చట్టం తెచ్చారు: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి



ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసు నమోదు చేసేందుకు వీల్లేకుండా 2023లో చట్టం చేసింది. ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేయడంతోపాటు ఓట్ల చోరీలో పాలుపంచుకుంటున్నందుకు ఎవరూ చర్యలు తీసుకోకూడదనే దీన్ని రూపొందించింది" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో ప్రసంగిస్తూ.. రాజ్యాంగాన్ని, 'ఒక వ్యక్తి- ఒక ఓటు' సూత్రాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.

**పార్టీలపై ఈసీ ఎలాంటి వివక్ష చూపదు - సీఈసీ**

ఓటర్ల జాబితా వ్యవహారంలో ప్రతిపక్షాల ఆరోపణలను అంతకుముందు ఎన్నికల సంఘం ఖండించిన విషయం తెలిసిందే. ఈసీకి ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ఓటు చోరీ పేరుతో కొందరు అనవసర అనుమానాలు లేవనెత్తుతున్నారని ఆక్షేపించారు. రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని, లేనిపక్షంలో వాటిని నిరాధారమైనవిగా పరిగణిస్తామని స్పష్టం చేశారు.

# మార్వాడి గో బ్యాక్ ..

# దేశ ద్రోహి స్టే బ్యాక్

## - మలబారి గో బ్యాక్.. తమిళ్ గో బ్యాక్.. బిహారి గో బ్యాక్.. బెంగాలీ గో బ్యాక్..ఒడిస్సీ గో బ్యాక్.. ఆల్ ఇండియన్స్ గో బ్యాక్

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

సికింద్రాబాద్ రోడ్డుపై కారులో వెళ్తున్న ఇద్దరు మార్వాడీలకి, ఒక పాదచారుడికి గొడవ జరిగింది. ఆ గొడవ పోలీస్ స్టేషన్ కి చేరింది. పోలీసులు విచారిస్తున్నారు చట్ట ప్రకారము తప్పున్న వారిపై చర్యలు తీసుకుంటారు. ఈ విషయము ఇంతే.కానీ కొందరు సమాజవాదులుగా, అభ్యుదయవాదులుగా, ప్రగతిశీల వాదులుగా చెప్పుకుంటున్న వారు,కమ్యూనిస్టులు అసాంఘిక శక్తులుగా అవతారం ఎత్తారు.ఈ సంఘటనను కేంద్రంగా చేసుకొని సమాజంలో అవాంఛిత ఘర్షణను రేపడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. దీని వెనక ఉన్న వారు ఎవరో అందరికీ తెలిసిపోయింది.ఈ అశాంతి యాగములో తలమునకలైన వారు కమ్యూనిస్టు ప్రభావిత వ్యక్తులు. క్రైస్తవులుగా మారి కూడా దళితులుగా చెప్పుకుంటున్న వారు సోషల్ మీడియాలో హీరోయిజం ప్రదర్శిస్తున్నారు.బ్రాహ్మణులపై అవాకులు చవాకులు పేలే ఒక వర్గము ఇప్పుడు మార్వాడీలను లక్ష్యంగా చేసుకొని తాటాకు చప్పుళ్ళు చేస్తున్నారు గతంలో కోమట్లు సామాజిక స్మగ్లర్లు అంటూ అలజడి చేసిన వర్గము ఇప్పుడు మార్వాడీలను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియా పులులుగా గాండ్రిస్తున్నారు.కోమట్లు, మార్వాడీలు, బ్రాహ్మణులు సాధు జీవులు, కాబట్టి ఈ అసాంఘిక విప్లవకారులు ఈ సాఫ్ట్ వర్గాలను టార్గెట్ చేసి సామాజిక అస్థిరతను లేపాలని ప్రయత్నిస్తున్నారు.ఇప్పటి తెలంగాణను,అప్పటి ఉమ్మడి రాష్ట్రాన్ని గుప్పిట పట్టిన అగ్ర కులాల చెప్పు కింద నలిగిపోయిన తెలంగాణ కు చెందిన ఈ సోకాల్డ్ వర్గాలు ఆయా పాలక వర్గాలపై ఈ విధంగా వాగలేరు.

### ● ఆర్య ద్రావిడ సిద్ధాంతకర్తల అక్రమ సంతానమైన వీళ్లు ఇప్పుడు ఈ రకమైన అవాంఛిత సమస్యలపై దృష్టి పెడుతున్నారు

**మార్వాడీలు అంటే ఎవరు?**
**రాజస్థాన్ లోని ఒక చిన్న ప్రాంతము మార్వార్.**
**ఇదే మార్వాడి ప్రాంతముగా ప్రసిద్ధి.**

రాజస్థాన్ లోని జోద్ పూర్, జై సల్మేర్, బార్మర్ జిల్లాలతో పాటు నాగోర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మార్వాడీలు కనిపిస్తారు.ఆ ప్రాంతంలో పుట్టిన ప్రతి ఒక్కరూ మార్వాడీలే. ఈ మార్వాడీల్లో నిమ్న, దళిత అణగారిన వర్గాల నుండి వ్యాపారుల వరకు అన్ని వర్గాలు ఉంటాయి. తెలంగాణలో అగ్ర వర్ణాలు అణగారిన వర్గాలు ఉన్నట్టు, మార్వార్ లో కూడా అన్ని వర్గాలూ ఉంటాయి.మార్వాడీలంటే బాణ పొట్టతో కనిపించేవారు అనే అభిప్రాయం తప్పు. మార్వాడీల్లో కార్మికులు పేదలు కోకొల్లలు.నైజాం రాజ్యము నుండి, అంతకు ముందరి నుండి ఎందరెందరో మార్వాడీలు మన తెలంగాణ తో పాటు దేశమంతా విస్తరించి నివసిస్తున్నారు. ఒకరకంగా వీరిని వలస జీవులు, సంచారులు అని కూడా పిలవవచ్చు.
మార్వాడీలు, ముఖ్యంగా వ్యాపారం చేసే మార్వాడి వర్గము శాంతి స్వభావులు. వాళ్లు బతకడానికి వచ్చారు కాబట్టి వారి దృష్టి పొట్ట పోసుకోవడంపై, సంపాదన మీద మాత్రమే ఉంటుంది.

### ● అది తప్పు కాదు, రాజ్యాంగ హక్కు

మార్వాడి గో బ్యాక్ అని అరుస్తున్న వారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకులు.
భారతదేశంలో నచ్చిన ఉద్యోగం చేసుకునే హక్కు, నచ్చిన పని




చేసుకునే హక్కు, నచ్చిన ప్రాంతంలో జీవించే హక్కు అంబేద్కర్ కల్పించిన వరం.

### ● ఇదే భారత జీవన సౌరభం

మార్వాడి గో బ్యాక్ అనేవారు చట్టరీత్యా శిక్షార్హులు.

### ● పంజాబీ గో బ్యాక్

పంజాబీ లు కూడా వ్యాపారంలో స్థిరపడ్డారు.మన తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదులో ఆటో మొబైల్ పరిశ్రమలో పంజాబీలదే ఆధిక్యత.టూ వీలర్, ఫోర్ వీలర్ నుండి ట్రక్కులు ట్రాక్టర్లు హార్వెస్టర్లు వ్యవసాయ పనిముట్ల వ్యాపారంలో పంజాబీలదే ప్రముఖ పాత్ర.మరి పంజాబీ గో బ్యాక్ అనే నినాదాన్ని ఇకముందు వినిపిస్తారా ఈ కమ్యూనిస్టు ప్రభావిత వర్గాలు?

### ● మలబారి గో బ్యాక్

కేరళ రాష్ట్రానికి చెందిన వారిని మలబారీలు అని కూడా పిలుస్తారు.తెలంగాణలో జువెలరీ వ్యాపారంలో మలబారీలదే ఆధిపత్యం.హైదరాబాదు తో పాటు తెలంగాణలోని జిల్లా కేంద్రాల్లో, ప్రముఖ పట్టణాల్లో కేరళకు చెందిన వ్యాపారులు జువెలరీ షోరూమ్స్ తెరిచి వ్యాపారం చేస్తున్నారు. ఉధృతంగా చేస్తున్నారు.ఇకపై ఈ కమ్యూనిస్టు మేధావులు మలబారి గో బ్యాక్ అని అంటారా?.మలబారీలుగా పిలువబడే కేరళ కు చెందిన ప్రముఖ జువెల్లరీ షాప్స్ షోరూమ్స్ తెలంగాణ అంతటా తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాయి.
జి ఆర్ టి జ్యువెలర్స్, కళ్యాణ్ జ్యువెలర్స్, సుక్రా జ్యువెలర్స్, భీమా జ్యువెలర్స్, తమరా జువెలర్స్, ప్రాదే జువెలర్స్, జే సి ఎస్ జ్యువెలర్స్, అమితిస్ట్ జ్యువెలర్స్, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, జాయ్ అలుక్కాస్, జోస్ అలుక్కాస్ తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లలిత జ్యువెలర్స్ లాంటి పరాయి రాష్ట్ర వ్యాపార సంస్థలు జువెల్లరీ సంస్థలు తెలంగాణలో ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాయి.
మరిప్పుడు మలబారి గో బ్యాక్ అందామా?..

### ● తమిళ్ గో బ్యాక్

టెక్స్ టైల్ కంపెనీస్ గో బ్యాక్.మన తెలంగాణలో రామ్ రాజ్ కాటన్, అరవింద్ కాటన్, టాటా బ్రాండ్స్, బిగ్ బజార్, స్మార్ట్ బజార్, రేమాండ్స్ తోపాటు లెక్కలేనన్ని టెక్స్ టైల్ బ్రాండ్స్ మన హైదరాబాద్ లో ఎగబడి వ్యాపారం చేస్తున్నాయి. తెలంగాణ అంతటా ఈ క్లాత్ అండ్ అప్పారెల్ రంగంలో ఈ కంపెనీలు విపరీతమైన వ్యాపారం చేస్తున్నాయి. దీనితో మన తెలంగాణ వస్త్ర పరిశ్రమ సవాల్ ఎదుర్కొంటున్నది. ఈ పరాయి రాష్ట్ర సంస్థలు వస్త్ర వ్యాపారంలో ఆదిపత్యం చెలాయిస్తున్నాయి. కేవలం టెక్స్ టైల్స్ లోనే కాకుండా, ప్రావిజన్స్ కిరాణా వ్యాపారంలో కూడా డిమార్ట్ లాంటి కంపెనీలు ఎన్నో ప్రాముఖ్యత కనబరుస్తున్నాయి. విపరీతమైన వ్యాపారం చేస్తున్నాయి. కాబట్టి వీళ్లంతా గో బ్యాక్ అందామా!

### ● కంటోన్మెంట్ గో బ్యాక్

మన హైదరాబాద్ చుట్టూ కంటోన్మెంట్ విస్తరించి ఉంది. ఈ కంటోన్మెంట్ లో ఎక్కువ భాగం పరాయి రాష్ట్రాలకు చెందిన సైనికులు ఉన్నారు.
ఏ మార్వాడీలను గో బ్యాక్ అని అంటున్నామో! ఆ మార్వాడీల రాజస్థాన్ సైనికులు మన హైదరాబాద్ కంటోన్మెంట్ లో తిష్ట వేసుకొని ఉన్నారు. రాజస్థానీ రెజిమెంట్ ఏర్పాటు చేసుకొని దేశానికి సేవలు అందిస్తున్నారు. మార్వాడిలకు చెందిన రాజస్థాన్ సైనికులు మన హైదరాబాదులో ఉండడానికి వీల్లేదు. కాబట్టి కంటోన్మెంట్ ఎత్తేయాలి అని ఈ కమ్యూనిస్టు కుహనా దళిత క్రైస్తవ కమ్యూనిస్టు ప్రభావిత శక్తులు నినదిస్తాయా? వారి ప్రేలాపనలను సమర్థిద్దామా?

### ● ద్రవిడియన్స్ గో బ్యాక్

ద్రవిడియన్స్ అంటే తమిళులు అని అర్థం.మన దేశ సివిల్ సర్వీసుల్లో ఈ తమిళనాడు వారిదే అగ్ర భాగం. దేశంలో ఐ.ఏ.ఎస్ లుగా ఐ.పి.ఎస్ లుగా తమిళులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ తమిళ ద్రావిడులు మన తెలంగాణలో మన హైదరాబాదులో పరిపాలనను గుప్పిట పట్టి మనను శాసిస్తున్నారు.కాబట్టి ద్రవిడియన్స్ గో బ్యాక్ అని నినదించాలి. నినదిద్దామా!.

### ● టెక్స్ టైల్ గో బ్యాక్

హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రముఖ టెక్స్ టైల్స్ కంపెనీలు విస్తృతమైన వస్త్ర వ్యాపారం చేస్తున్నాయి. బాంబే డయింగ్, గ్రాసిం ఇండస్ట్రీస్, అరవింద్ కాటన్, బాంబే రేయాన్, ఫ్యాబ్ ఇండియా, సియారాం సిల్క్స్, రేమండ్స్, వర్ధమాన్ టెక్స్ టైల్స్ లాంటి ప్రముఖ కంపెనీలు మొత్తం వ్యాపారాన్ని గుప్పిటపట్టాయి. కాబట్టి పరాయి టెక్స్ టైల్స్ గో బ్యాక్ అని ఉద్యమాన్ని ప్రారంభించాలా?.

### ● స్టీల్ కంపెనీస్ గో బ్యాక్

మన తెలంగాణలోని నిర్మాణ రంగంలో స్టీల్ ది ప్రముఖ పాత్ర. టాటా స్టీల్, జెఎస్ డబుల్యూ, స్టీల్ అథారిటీ, జిందాల్ స్టీల్, మిత్తల్ స్టీల్స్, రాష్ట్రీయ ఇస్పాత్ స్టీల్, హిందాల్కో స్టీల్స్, వేదాంత స్టీల్స్ తో పాటు మరెన్నో కంపెనీలు స్టీల్ వ్యాపారంలో గుత్తాధిపత్యాన్ని చలాయిస్తున్నాయి.

**● సిమెంట్, చెప్పులు, గృహ నిర్మాణ సామాగ్రి తో పాటు ఫుడ్ ఇండస్ట్రీలో మెక్ డోనాల్డ్స్, కే.ఎఫ్.సి, పిజ్జా హట్ లాంటి మరెన్నో కంపెనీలు తెలంగాణ వాసుల పొట్ట కొడుతున్నాయి.**

**వీళ్లంతా గో బ్యాక్.**

ఓన్లీ సూడో దళిత, ద్రావిడ, కమ్యూనిస్టు, నక్సలైట్, అర్బన్ నక్సలైట్లు మాత్రమే తెలంగాణలో ఉండాలి. మిగతా అందరూ హైదరాబాదును, తెలంగాణను వదిలి వెళ్ళిపోవాలి.

### ● బెంగాలీ గో బ్యాక్

హాస్పిటాలిటీ అంటే హోటల్ రంగంలో బెంగాలీలు మన హైదరాబాదులో కమ్ముకుపోయారు.
హోటల్ రంగమే కాకుండా ఇన్ఫ్రాస్ట్రక్చర్, నిర్మాణ రంగంలో వ్యాపించి ఉన్నారు. బ్యాచులకు బ్యాచులు ప్రతి పెద్ద నిర్మాణ సంస్థల వద్ద పనిచేస్తున్నారు.
నిర్మాణరంగం తో పాటు హోటల్ ఇండస్ట్రీలో, సెక్యూరిటీ రంగంలో ఆడ మగ తేడా లేకుండా హైదరాబాదుకు వలస వచ్చి మన తెలంగాణ వాసుల కడుపు కొడుతున్నారు. ఇటుక తయారీ పరిశ్రమలో,చివరికి పంట కోతలకు, తోటల్లో పనిచేయడానికి లెక్క లేనంత మంది పరాయి రాష్ట్రాల వారు తెలంగాణకు వచ్చి మన కార్మికుల పని లాగేసుకున్నారు. మన కార్మిక కర్షక ఉపాధిని లాగేసుకున్నారు.
కాబట్టి బెంగాలీ గో బ్యాక్.

### ● బీహారీ గో బ్యాక్

అపార్ట్మెంట్ మరియు ఇతర రియల్ ఎస్టేట్ రంగంలో బిహారీలు దండులాగా మన హైదరాబాదులో తిష్ట వేసుకొని పనిచేస్తున్నారు.బృందాలుగా హైదరాబాదులో ప్రతి వెంచర్లో బీహారీలు కనిపిస్తారు. మన కార్మికుల పొట్ట కొడుతున్న బీహారీలు గో బ్యాక్.

### ● ఒడిస్సీ గో బ్యాక్

ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అనేక మంది యువతీ యువకులు మన హైదరాబాదులో, జిల్లాల్లోని హోటల్ రంగాన్ని గుప్పిట పట్టేశారు. మన రహదారుల వెంట, హైవే లోని డాబాలలో హోటళ్లలో ఎక్కడ చూసినా వీళ్లే కనిపిస్తారు.హైదరాబాదులోని ప్రతి హోటల్లో కెప్టెన్, సర్వర్లు, సప్లయర్లు గా ఒరిస్సా కు చెందిన వారు కనిపిస్తారు.హోటల్ రంగంలో కమ్మేసిన ఒరిస్సా వారు మన హైదరాబాద్, తెలంగాణ కార్మికుల కడుపును కొడుతూ బతుకుతున్నారు. కాబట్టి ఒడిస్సీ గో బ్యాక్.

### ● బీహార్ యూపీ వాలే గో బ్యాక్

బీహార్ నుండి ఉత్తర్ ప్రదేశ్ నుండి బృందాలుగా వచ్చిన వారు మన హైదరాబాద్ నగరములో ప్రతి వెంచర్ లో పనిచేస్తూ కనిపిస్తారు.ఈ ఉత్తర భారత కార్మికులు మన హైదరాబాద్ తెలంగాణ కార్మికుల పొట్టను కొడుతున్నారు.కాబట్టి బీహార్ యూపీ వాలే గో బ్యాక్.అందరూ వెళ్లిపోండి. మార్వాడీలతో పాటు, ఆటోమొబైల్ పరిశ్రమతో పాటు, స్టీల్, సిమెంట్, ఫుడ్, టెక్స్ టైల్స్, నిర్మాణ రగం ,ఫుట్ వేర్ తో పాటు, పానీ పూరి, చాట్ బండార్లు నడిపే తెలంగానేతరులంతా గో బ్యాక్.కుహనా దళితుల పేరుతో సమాజాన్ని శాసిస్తున్న క్రైస్తవులు, కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులు, గతి లేని ప్రగతి శీల వాదులు మాత్రమే ఇక్కడ నివసించాలి.

**ఎవ్వరు లేకున్నా మాకు పర్వాలేదు.**
**రాజ్యాంగం చట్టు బండలైనా పర్వాలేదు.**
**అంబేద్కర్ అలిగినా పర్వాలేదు.**
**తెలంగాణ యేతర భారతీయులంతా గో బ్యాక్.**

**ఎవ్వరూ లేకున్నా సరే,చివరికి చెట్టు పుట్ట మిగిలినా సరే.**
**నిర్జీవమైన స్మశానం లాంటి తెలంగాణ నే మేము కోరుకుంటున్నాము.**
**మార్వాడీ గోబ్యాక్..ఆల్ ఆర్ గో బ్యాక్..**

### ● పాకిస్తానీ స్టే బ్యాక్.. బంగ్లాదేశీ స్టే బ్యాక్..రోహింగ్యన్స్ స్టే బ్యాక్

**అభ్యుదయవాదం వర్థిల్లాలి. ప్రగతిశీల వాదం వర్థిల్లాలి.**
**విప్లవం వర్థిల్లాలి.**

## ఆర్ఎంపీ, పీఎంపీ భవనానికి ఎంపీ అరవింద్ నిధులు మంజూరు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి మండల ఆర్ఎంపీ, పీఎంపీ భవన నిర్మాణానికి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ తన నిధుల నుండి 3 లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరిబాబు ఆదివారం మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి ఎంపీ అరవింద్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల భవనానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కోరుట్ల వెంకటేశ్వర స్వామికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల టౌన్**
కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఆదివారం వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, చైర్మన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి కృష్ణ రావ్, తిరుమల గంగాధర్, పుప్పల ప్రభాకర్, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య పాల్గొన్నారు.

## మేడ్చల్ సరోగసీ కేసులో విస్తుపోయే నిజాలు




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ కమర్షియల్ సరోగసీ కేసులో విస్తుపోయే నిజాలు బయటికి వచ్చాయి. చిలకలూరిపేటకి చెందిన లక్ష్మీరెడ్డిపై 2024లో ముంబైలో హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు నమోదైనట్లు సమాచారం. హైదరాబాద్ లో కొడుకు, కూతురితో కలిసి మరో దందా చేసిన లక్ష్మీరెడ్డి. మాదాపూర్, అమీర్ పేట్, ఆర్టీసీ ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్లతో పరిచయాలు. మూడుసార్లు అండాలు ఇస్తే రూ. 30 వేలు ఇస్తానని హామీ. సరోగసీ ద్వారా పిల్లలను కనిస్తే రూ. 4 లక్షలు ఇస్తానని ఎంగేజ్ చేస్తున్న లక్ష్మీరెడ్డి.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ







**కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి, ఆగస్టు 17:**
జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని, పాలకుల వైఖరిని ఐక్యంగా ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జర్నలిస్టు యూనియన్ లకు చెందిన నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అదేవిధంగా అంతకుముందు సభ్యత్వం తీసుకున్న ఫెడరేషన్ సభ్యులకు ఫెడరేషన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, మండల స్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఒక యూనియన్ తమ జేబు సంస్థగా మార్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్దమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి సాదిక్, తదితరులు పాల్గొని మాట్లాడారు. టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన వివిధ పత్రికలు, న్యూస్ చానళ్ళ జిల్లా రిపోర్టర్లు, ఆర్సీ ఇన్చార్జీలను ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండారి రాజు, పెండ్యాల రంజిత్ కుమార్, బత్తుల మహేష్, సల్పల తిరుపతి, మార్క మురళి, తిరుపతి, చారి, రాజు, రాజేందర్, సమ్మయ్య, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి .



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 17**
వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ముకరంపురలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో అన్నీ కలిపి అయిదు లక్షల ముప్పై వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సహాయం అందుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటే ఈ విధంగా ఉంటుందని అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కరీంనగర్ నియోజక వర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో మిర్జా ఉర్బాన,గాలిపల్లి అనూష,మంతెన విజయ,పథకాల శోభారాణి,మూల పుత్రమ్మ,రేష్మా తబసుమ్,బిషాన్ సింగ్ సర్దార్,మాచర్ల రాము,నందికొండ మణిదీప్,కాసర్ల అంజయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్,మూల రవీందర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, నదీమ్,మాసుం ఖాన్ పాల్గొన్నారు.

# ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు సహాయక చర్యలు కలెక్టర్ రాహుల్ రాజ్.






**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
వర్షాలు వరదలు సహాయక చర్యలు భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ను ఆయన ఆదివారం పరిశీలించారు.కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదుల రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సహాయం అందించడానికి, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉందో లేదో తెలుసుకుంటామని .వరదలు వచ్చినప్పుడు లేదా వచ్చే అవకాశం ఉన్నప్పుడు చేపట్టే నియంత్రణ చర్యలకు కంట్రోల్ రూమ్ .ఉంటుందన్నారు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని కలిసి తెలుసుకుని, తగిన సహాయం అందించడానికి సహాయపడుతుందన్నారు.

# ఇండో-నేపాల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా





**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మల్కాజిగిరి మండల**
యమగుచి కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఆర్.కె. కృష్ణ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఇండో-నేపాల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు, వైజీకేఏ ఇండియా చైర్మన్ డాక్టర్ సుమన్ తల్వార్ హాజరయ్యారు. భారతదేశం, నేపాల్, శ్రీలంకల నుండి 2000 మందికి పైగా క్రీడాకారులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు.ఈ పోటీలలో రణవీర్ మరియు శ్రేయాస్ తైక్వాండో అకాడమీ నుండి మాస్టర్ రమేష్ శిక్షణలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరంతా పతకాలు సాధించి అకాడమీకి, తెలంగాణకు గొప్ప పేరు తెచ్చారు. ఈ అకాడమీ విద్యార్థులు 30 బంగారు పతకాలు మరియు 10 వెండి పతకాలు గెలుచుకోవడం విశేషం.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ సుమన్ తల్వార్ మాట్లాడుతూ, క్రీడలు యువతకు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రాండ్ మాస్టర్ ఆర్.కె. కృష్ణ గారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. "గత 40 సంవత్సరాలుగా నాకు ఆర్.కె. కృష్ణ గారు తెలుసు. ఆయన కరాటే శిక్షణలో చాలా నిష్ణాతులు. ఇలాంటి గొప్ప ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించినందుకు ఆయనకు నా అభినందనలు," అని సుమన్ పేర్కొన్నారు.యమగుచి కరాటే అకాడమీ గ్రాండ్ మాస్టర్ ఆర్.కె. కృష్ణ మాట్లాడుతూ, మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించడంలో తమ అకాడమీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రణవీర్ మరియు శ్రేయాస్ అకాడమీ విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. మాస్టర్ రమేష్ మాట్లాడుతూ, తమ విద్యార్థులు సాధించిన ఈ విజయం అకాడమీకి గర్వకారణమని, క్రీడాకారుల కృషిని అభినందించారు.ఈ టోర్నమెంట్ యువ క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ ఘన విజయంపై తెలంగాణలోని క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# మేడ్చల్ మండల డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ మండలంలో డివైఎఫ్ఐ నూతన కమిటీ ప్రకటించబడింది. రంజిత్ రెడ్డి అధ్యక్షుడిగా, బాల కిరణ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువత సమస్యలు, క్రీడా సదుపాయాలు, ప్రైవేట్ హాస్టళ్లలో అధిక వసూళ్లు, రోడ్డు సమస్యలపై పోరాటం చేస్తామని నూతన నాయకులు తెలిపారు. 14 మందితో కూడిన ఈ కమిటీలో ఉపాధ్యక్షులు, సభ్యులు కూడా ఉన్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి...

- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 17**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలనిఆర్ఎస్ఎస్ కరీంనగర్ సహ సంపర్క ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జి పిలుపునిచ్చారు.త్వరలో నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్ ఖండ స్వయం సేవకుల సమ్మేళన సమావేశం నిర్వహించారు. తిమ్మాపూర్ ఖండ స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో చిగురుమామిడి, తిమ్మాపూర్,గన్నేరువరం మండలాలకు చెందిన స్వయం సేవకులతో పాటుగా వివిధ క్షేత్రాలకు సంబందించిన వారు, వివిధ పార్టీ లలో ప్రాధినిత్యం వహించే హైందవ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్త గా హాజరైన కుమ్మరి కుంట సుధాకర్ జి మాట్లాడుతూ 1925 అక్టోబర్ 2 నాగ్ పూర్ లో ప్రారంభించబడిన సంఘం ఈ ఏడాది అక్టోబర్ తో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని పేర్కొన్నారు. కేవలం నలుగురు వ్యక్తులతో ఏర్పాటు చేయబడిన సంఘం నేడు లక్షలాది మంది స్వయం సేవకులతో విరాజిల్లుతున్నదని తెలిపారు.ఒకలక్ష్యం తో 100 ఏళ్లుగా కొనసాగుతున్న ఏకైక సంస్థ ఆర్ ఎస్ ఎస్ అని పేర్కొన్నారు.డా కేశవరామ్ హెగ్డేవర్ లాంటి వ్యక్తులతో స్థాపించిన సంఘం ఈ రోజు భారత దేశంలో ఒక శక్తిగా అవతరించిందని అన్నారు. దేశానికి మనమేమిస్తున్నామనే బృహత్తర ఆలోచననే సంఘం సమాజానికి సూచిస్తున్నదని తెలిపారు. రాబోయే శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖండ స్థాయిలోని ఉప మండలాల గ్రామాల్లో శాఖ కార్యక్రమాలను నిరంతరంగంగా నిర్వహించడం, ప్రతీ ఇంటికి వెల్లి సంఘం లక్ష్యాలను వివరించడం, దసరా ఉత్సవాలలో హైందవ సమాజాన్ని పాత్రులను చేయడం, పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం లాంటి లక్ష్యాలను విజయవంతం చేసే దిశగా ప్రతీ స్వయం సేవక్ కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశం లో ప్రాంత సామాజిక సమరత సహ కార్యదర్శి పుల్లూరి రామారావు , ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, జిల్లా శారీరక్ ప్రముక్ కాముటం వినీత్, జిల్లా సేవా ప్రముక్ సంపత్ జి , నర్సింగ్ జి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నక్రాంతి కాలనీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల చిన్నక్రాంతి కాలనీలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శనివారం ఉట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాలనీ అధ్యక్షుడు మేడ బాపు రాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విజయవాడ-హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ జామ్.. చిట్యాల వరకు నిలిచిపోయిన వాహనాలు

హైదరాబాద్ కరపత్రం ప్రతినిధి
విజయవాడ-హైదరాబాద్ నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. వీకెండ్ ముగియడంతో ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. ఈ క్రమంలో ఏపీ నుంచి వేల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తుండడంతో విజయవాడ - హైదరాబాద్ హైవేపై, టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి దగ్గర ఫ్లైఓవర్ పనులు జరుగుతుండటంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో టోల్‌ప్లాజాల వద్ద మరిన్నీ బూత్‌లను ఓపెన్ చేశారు. హైవే పై భారీగా వాహనాల రద్దీ నెలకొనడంతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందులోనే వర్షం కురుస్తుండటంతో వారి తిప్పలు మరింత ఎక్కువయ్యాయి.